
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | మంగళవారం
25 ఫిబ్రవరి 2025


# పీఆర్‌టీయూ అధికార పాబాట..!!

సంఘం నుంచే గత ఎమ్మెల్సీలు.. ఐనా సమస్యలన్నీ గాలికి..

- ఓటేసిన టీచర్ల ఇబ్బందులను కాగితాలకే పరిమితం చేసిన నేతలు
- సొంత సంఘంలోనే నిరసన సెగలు.. నాయకుల తీరుపై విమర్శలు
- ఎన్నికల వేళ ముఖ్యమంత్రిని కలవడంతో టీచర్ల నుంచి ప్రశ్నల వర్షం

గతంలో కేసీఆర్ చుట్టూ.. తాజాగా రేవంత్ రెడ్డి చుట్టూ..





Feb 27
8:00 AM నుంచి 4:00 PM వరకు

## పీఆర్టీయు 6 హామీలు

01 **CPS రద్దు , పాత పెన్షన్ అమలు**
CPS రద్దు చేయించుట. మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57/4 57/5 ప్రకారం పాత పెన్షన్ అమలు పరుచుట

02 **క్వార్టర్లీ ప్రమోషన్స్, సర్వీస్ రూల్స్ అమలుపరిచి పదోన్నతులకు అర్హత**
67 జీ.ఓ. పునరుద్దరణ చేయించి ప్యానల్ సీనియారిటీ లిస్టుతో ఉపాధ్యాయులకు క్వార్టర్లీ ప్రమోషన్స్ ఇప్పిస్తాము. సర్వీస్ రూల్స్ అమలుపరిచి JL, MEO, డైట్ లెక్చరర్, DyEO వంటి పదోన్నతులకు అర్హత కల్పిస్తాము

03 **కార్పొరేట్ హాస్పిటళ్లలో EHS వర్తింపు**
ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు టీచర్లకు గరిష్ఠ పరిమితి లేకుండా కార్పొరేట్ హాస్పిటళ్లలో EHS వర్తింప చేయిస్తాం

04 **మంచి ఫిట్మెంట్ తో PRC**
01-07-2023 నుండి అమలయ్యే విధంగా మంచి ఫిట్మెంట్ తో PRC సాధిస్తాము

05 **కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజెషన్**
కేజీబీవీతో పాటు ఆశ్రమ పాఠశాలలు, ట్రైబల్ పాఠశాలల్లో పని చేస్తున్న SSA కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజెషన్ కు కృషి చేస్తాం

06 **010 పద్దు ద్వారా వేతనాలు, సమయ సారిణి మార్పు చేయించుట**
మోడల్, గురుకుల, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తాము. అలాగే అన్ని రకాల గురుకుల మరియు ప్రభుత్వ పాఠశాలల సమయ సారిణి మార్పు చేయించుట


కరీంనగర్/మెదక్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : మాది ప్రధాన సంఘమని చెప్పుకునే నాయకులు ఏండ్ల తరబడి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను కాగితాలకే పరిమితం చేసి చేతులు దులిపేసుకున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. వారితో జతకట్టే నేతలు ఎన్నికల సమయంలోనే టీచర్ల ఇబ్బందులను ప్రస్తావన తెస్తున్నారు. గెలిచిన తర్వాత కొందరు పక్కా రాజకీయ నాయకుల్లాగే వ్యవహరిస్తున్నారు. మా ఇబ్బందులు పట్టించుకోండి మహాప్రభో అని వేడుకున్నా.. చెవిటోడి చెవిలో శంఖం ఊదిన చందంగా మారింది. ఈ సంఘం పెద్దలే గత ప్రభుత్వంలోని సీఎంను కలిసి.. తాజాగా ప్రస్తుత ముఖ్యమంత్రిని కలిసి మళ్లీ వినతులు సమర్పించడం, అనంతరం సానుకూల ప్రకటనలు చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ వారికి టీచర్ల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది.

8లో...

# క్యాడర్‌ను మరిచి.. కారువైపు చూసి...!!

బీఆర్ఎస్ పట్టభద్రులపై ఆశలుపెట్టుకున్న బీజేపీ అభ్యర్థి

- అంజిరెడ్డి వ్యవహారశైలితో సొంత పార్టీలో లుకలుకలు
- స్థానిక పోరు ముందు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందమనే ప్రచారం
- రాబోయే రోజుల్లో నష్టపోతామనే భావనలో బీఆర్ఎస్ శ్రేణులు





పూర్తి కథనం మెయిన్‌లో..

# వారణాసి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురి దుర్మరణం

కాశీకి వెళుతూ బైక్‌ను తప్పించబోయి టిప్పర్‌ను ఢీకొన్న కారు

మృతులు న్యాల్‌కల్ మండలవాసులు

వార్త మెయిన్‌లో



# విద్యాబోధనలో సాంకేతిక విప్లవం

## కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్‌సింగ్



**కృష్ణ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా విద్యా బోధన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌లో సెలక్ట్ అయిన ప్రాథమిక పాఠశాల కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం, ఏఐ ల్యాబ్‌ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ హన్మన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదివే విద్యార్థులకు సాంకేతికతను దగ్గర చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ద్వారా విద్యాబోధనలో చదువులో వెనుకబడిన విద్యార్థులంతా ప్రతి రోజూ బడి హాజరై చక్కగా కృత్రిమమేధ సహకారంతో సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, హైస్కూల్ ఉపాధ్యాయులు బి శ్రీనివాస్,జి రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి, సర్వీస్ పర్సన్స్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 22 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# బంగారు పతకం అందుకున్న పిఈటి




**కల్వేర్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** హైదరాబాదులో ఆదివారం జరిగిన తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్ పోటీలు జింఖాన మైదానం లో జరిగిన ఏడవ అథ్లెటిక్ రాష్ట్రస్థాయి పోటీల్లో లాంగ్ జంప్ లో కల్వేర్ మండలం కృష్ణాపూర్ పాఠశాల పిఈటి ఉపాధ్యాయుడు రాములు బంగారు పతకం సాధించాడు. ఈ పథకాన్ని మంత్రి కొండసురేఖ చేతుల మీదుగా అందించారు. 200,400 మీటల పరుగు పందెంలో రజిత పథకాలు సాధించి ఏప్రిల్‌లో 20 నుండి 24 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికయ్యారు. పిఈటికి ఉపాధ్యాయులు బృందం, మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# పూసల్‌పహాడ్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా టాపర్ నక్షత్ర




**మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మక్తల్‌లోని అక్షర హైస్కూల్ విద్యార్థిని కె. నక్షత్ర జిల్లా స్థాయిలో పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్-2025లో జిల్లా లో ప్రథమ స్థానం లో నిలిపిందని పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. 10వ తరగతి సిలబస్‌ను కవర్ చేసి ఈ పరీక్షలో జిల్లా వ్యాప్తంగా 3750 మంది విద్యార్థులు 120 పాఠశాలలకు పాల్గొన్నారు. నక్షత్ర అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా టాపర్‌గా గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్షర హైస్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది నక్షత్రం సాధించిన విజయాన్ని అభినందించారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# బోలేరో వాహనాన్ని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

### ప్రమాద స్థలంలో ఒక్కరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** వడ్డేపల్లి మండలం శాంతినగర్ సెంటర్ నందు బొలెరో వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు స్పాట్ లో మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు మృతి చెందిన యువకుడు బుడమోర్సు గ్రామానికి చెందిన కురువ మురళి తండ్రి కురువ రాజన్న ఇంటర్ విద్యార్థి. మురళి అన్న పెళ్లికి సంబంధించిన సామాగ్రి కొరకు మేనత్త శిరీష,మామ రాజుతో కలిసి బుడమర్సు గ్రామం నుండి శాంతినగర్ కు వస్తుండగా శాంతినగర్ న్యూ బస్టాండ్ దగ్గర బొలెరో వాహనంను బైకు ఢీకొనడంతో ప్రమాద సంఘటన స్థలంలో మురళి మృతి చెందాడు శిరీష,రాజుకు తీవ్ర గాయాలు కాగా మేరుగైన వైద్యం కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఆర్థిక అక్షరాస్యతే ఐశ్వర్యానికి బాట




కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** ఆర్థికఅక్షరాస్యత ఐశ్వర్యానికి బాట వేస్తుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందుకు గాను ఆర్బిఐ వారిచే ప్రచురించ బడిన పోస్టరులును సోమవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్డి ఎం.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 24నుండి 28 వరుకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు ముఖ్యంగా మహిళలను మూడు వర్గాలుగా గుర్తించడం జరిగించన్నారు. జీతాలు తీసుకొనేవారు,వ్యాపారాలు చేసేవారు, గృహిణులు ఉద్దేశించి ఆర్థిక అక్షరాశ్యత కేంద్రాలు బ్యాంకులు ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్థిక అక్షరాశ్యత ఐశ్వర్యానికి బాట వివిద రకాల సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకోని బావిష్యత్తు ఆర్థిక అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకొనడం ద్వారా వారు ఆర్థికంగా బాలపడతారని తెలిపారు. పొదుపు చేసే వనిత సాదిస్తుంది ఘనత అని వ్యాక్యాణించారు. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, మరియు కలెక్టర్ ఆఫీసు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# పేటలో 26న శివపార్వతుల కళ్యాణం



**నారాయణపేటజిల్లాబ్యూరో(జనంసాక్షి):** మహాశివరాత్రిపర్వదినాన్నిపురస్కరించుకొని ఈనెల 26వ తేది బుధవారం రాత్రి 7:30నింషాలకు పట్టణం లోని పళ్ళ బుజర్గ్ శ్రీ లక్ష్మిగణపతిఉమామహేశ్వరదేవాలయం ప్రాంగణంలో మహా గణపతి పౌండేషన్, దీక్షిత్ కుటుంబికుల ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తూన్నట్లు మహా గణపతి పౌండేషన్ చెర్మన్ దిలీఫ్ కుమార్ దిక్షిత్ తెలిపారు సోమవారం దేవాలయంలో కళ్యాణానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉద యం రుద్రాభిషేకం నర్మదా లింగేశ్వరునికి భక్తుల చే అభిషేకం విశేషపూజలు అర్చనలు మధ్యరాత్రి 12గంటలకు లిం గోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం బిల్వార్చన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గురు వారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివ పార్వతుల కల్యాణ మహోత్సవం లో భక్తులు పట్ట ణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామ్ దీక్షిత్ విద్యాధర్ ధరణి ధర్ దీక్షిత్ అరుణ దిలీఫ్ కుమార్ దీక్షిత్ శేషు గురు నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# ఏఐ ప్రోగ్రామింగ్ ప్రాజెక్ట్ కు ఎంపికైన కర్ని ప్రాథమిక పాఠశాల

**అభినందిస్తూప్రారంభించిన మండల విద్యాధికారి అనిల్‌గౌడ్**

**మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) ప్రోగ్రాం కు పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నారాయణ పేట జిల్లాలో 10 పాఠశాలలు ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా మక్తల్ మండలం నుండి ఎంపికైన ప్రాథమిక పాఠశాల కర్ని లో కలెక్టర్ ఆదేశానుసారం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్రోగ్రాం ను ప్రారంభించిన మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్,కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ లతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ గాయత్రి, ఉపాధ్యాయులు డి .వెంకటేష్, రమ్య, ప్రతిభ, కల్పన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన బండరాయిపాకుల యువకులు



**రేవల్లి ఫిబ్రవరి24 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామ యువకులు ఎమ్మెల్యే మేఘా రెడ్డిని కలిశారు. గ్రామంలో గల స్మశాన వాటిక దగ్గర ఉన్న దాదాపు 4 లేదా 5 ఎకరాల కాలి భూమిలో కాలువ కోసం తీసిన బండరాళ్లని తొలగిస్తే అట్టి భూమి క్రీడా మైదానానికి ఉపయోగపడుతుంది. గ్రామానికి మరొక వినాయక మండపం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయానికి ఎమ్మెల్యే స్పందించి త్వరలో రాళ్ళను తొలగిస్తానని, వినాయక మండపం ఏర్పాటు చేయిస్తానని చెప్పడం జరిగింది.

# అంగరంగ వైభవంగా పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవం

**నిజాంపేట్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలం లోనిబాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ వెంకటాపుర ఉమా సంగమేశ్వర స్వామివారి స్వర్ణోత్సవ వేడుకల సందర్భముగా పార్వతీ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజె పాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో దుర్గా రెడ్డి ,బాబు సెట్, సంగారెడ్డి, భాబ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు



# కబడ్డీఅసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి



**ఉర్కొండ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 34వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణం అని కబడ్డీ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ఓటమితో కుంగిపోకుండ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలలో రానిస్తే ఉజ్వల భవిష్యత్ ఉందని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు దుస్తులను అందించిన ధ్యాప నిఖిల్ రెడ్డి ని ప్రతేంకంగా అభినందించారు. క్రీడాకారులు సాధన చేసేందుకు మ్యాట్ లు ఏర్పాటుకు కృషి చేస్తానని, ట్రాక్ సూట్లు అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు, ఆర్గనైసింగ్ సెక్రెటరీ రమేష్ అసోసియేషన్ సభ్యులు మోహన్, డాక్యానాయక్ , కోచ్ గణేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లాకలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల నడిగడ్డ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** జిల్లాలో ఈనెల 24 నుండి 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించి బ్యాంకు లావాదేవీలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో కలిసి గోడ పత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పొదుపు, బ్యాంకులలో అకౌంట్ తెరవడం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం తదితర 65 అంశాలపై వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి లతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

**మల్దకల్ ఫిబ్రవరి24 (జనంసాక్షి):** మండలంలోని నీలిపల్లి గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో బేటి పడావో 10 దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అవగాహన నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రంలోని జెండర్ స్పెషలిస్ట్ సరోజ మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అని సూచించడం జరిగింది. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన,విద్యార్థులు మంచిగా చదువుకోవాలంటే పోషకాహారాలు తీసుకోవాలన్నారు.బేటి బచావో బేటి పడావో అనగా లింగ సమానత్వం సాధించడం ,ఆడపిల్లలు కచ్చితంగా చదువుకునేటట్లు చూడాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అక్రమాలను దృష్టిలో పెట్టుకొని, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ద్వారా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై ఈ చట్ట ప్రకారం శిక్ష విధించబడుతుందన్నారు. చిట్టెమ్మ మాట్లాడుతూ ఆడపిల్లల్ని ప్రోత్సహించడానికి ఇది ఒక పొదుపు పథకంగా సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుంది జీరో నుంచి పది సంవత్సరాల ఆడపిల్లలకి ఈ యొక్క పథకం ఉపయోగపడుతుంది దీనిని గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరు, బాల్య వివాహాలు ఆపదలో ఎవరైనా బాలలు కనిపించినట్టయితే 1098కి సమాచారం అందించగలరు 1098తో పాటు 181, 1930 ,100, మొదలైన హెల్ప్‌లైన్‌ల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ నిరీక్షణ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నేటినుండి మక్తల్‌లోని శ్రీకుంభేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

### పట్టణంలోనే అతిపెద్ద శివలింగం,బ్రహ్మసూత్ర శివలింగం కలిగి ఉన్న ఏకైక దేవాలయము





**మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని శివాజీ నగర్ లో వెలిసినటువంటి శ్రీ కుంభేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 25వ తేదీ మంగళవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మఖ్తల్ పట్టణంలో అతిప్రాచీనమైన దేవాలయం, కాకతీయుల కాలంలో వరంగల్ వేయి స్తంభాల ఆలయం వలే నిర్మించబడింది శ్రీ కుంభేశ్వర స్వామి దేవాలయం. అట్టి ఆలయంలో ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి మహోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ఆలయంలో జరిగే కార్యక్రమం వివరాలు:- ఈనెల 25న మంగళవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఉ 05:00గంలకు సుప్రభాతం, ఉ 08.00 గంలకు మహా మృత్యుంజయ హెూమం సహస్ర కలశాభిషేకం, అలంకారం, మహా మంగళ హారతి వంటి ఆధ్యాత్మిక విషయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 26న బుధవారం నాడు ఉ? 04.30 గం?లకు సుప్రభాతం,ఉ? 05.30 గంలకు త్రికాల పూజ, విశేష బిల్వార్చన ,పుష్పార్చన, సా? 06.30 గం?లకు విశేష అభిషేకము, విశేషంగా శివపార్వతుల కళ్యాణోత్సవం, పాదస్పర్శ దర్శనం భక్తులకు గావించబడును. రాత్రి 09.30 గంలకు అఖండ భజన (జాగరణ) కార్యక్రమము నిర్వహించబడనని తెలిపారు. 27 గురువారం నాడు ఉ 05.00 గం?లకు సుప్రభాతం, పంచామృతాభిషేకము, ఉ? 09.00 గం?లకు అన్నప్రసాదం కార్యక్రమము గావించబడును.పెట్టి విశేష ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ పరమ శివుడి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

# భేటీబచావో భేటీపడావో దశాబ్ది ఉత్సవాలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24(జనంసాక్షి):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులు ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి, బ్రతికనివ్వాలి అనే ఉద్యేషంతో జిల్లా పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈవో జానకిరెడ్డి ,డిప్యూటీ సీఈఓ స్వప్న ,జిల్లా సమన్వయకర్త పల్లవి,కార్యాలయం సిబ్బంది ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిమయంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం




**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 24(జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏ పని చేసిన చెయ్యి తడపవలసిందే. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎటు చూసినా అవినీతి అధికారులు ఎక్కువయ్యారు గద్వాల జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు మరవకముందే ఆగని దందా కుటుంబ అవసరాల కొరకు చేతిలో డబ్బు లేక అనివార్య కారణాలతో అప్పులు చేసి తీర్చడానికి డబ్బు లేక ఇండ్లు, ఇంటిస్థలాలు, పొలాలు అమ్ముకొని కొన్న వారి పేరిట రిజిస్టర్ చేయించడానికి వెళితే మధ్యలో ఉన్న దళారులు రాజ్యమేలుతూ ఏకంగా సబ్ రిజిస్టర్ తో చెయ్యి కలిపి దందాలు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వారిపై దృష్టిఉంచి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# కుట్ర రాజకీయాలనీ కూకటి వేళ్లతో కూల్చేద్దాం

- ఎమ్మెల్యే రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేని శిఖండి పాత్రధారులు
- పేరు చెప్పుకోలేని ఆడంగిలు ఏదో రాస్తే నీకేమీకాదు శ్రీహరన్న
- నువ్వు శ్రీరామచంద్రుడివి, ఓటమే ఎరుగని అజాత శత్రువువి
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏ.రవికుమార్



**మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఇంటి పైన రేకులు వేసుకుంటే, వయసుపైబడిన వారు ఎక్కడానికి రూ.6 లక్షలతో లిఫ్ట్ పెట్టుకుంటే ఓర్వలేక విషం కక్కే వీరికా తను భయపడేది. ఎక్కుకుంటూ తొక్కుకుంటూ రాలేదు శ్రీహరి అన్న ప్రజల ప్రేమను గెలిచుకుంటూ వచ్చాడు. కుట్రలు కుతంత్రాలు కడుపుమంటలు సహజమే అయినా పరువు తీద్దాం, గౌరవం మీద దాడి చేద్దామని మీరనుకుంటే అది భ్రమే.ప్రజల సౌకర్యం కోసమే ఇంటి నిర్మాణంలో మార్పులు చేశాడు. దానికే ఓరువలేక గొంతు చించుకొని తెరవెనక నాటకాలు ఆడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యేను అసభ్యంగా మాట్లాడితే ఖబర్దార్ మరోసారి ఇలా చోటు చేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఏరవికుమార్ లేఖలు రాసిన ఆగం తకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో ద్వారా మాట్లాడుతూ చెయ్యి చాపిన ప్రతి ఒక్కరికి తనకు తోచినంత ఇచ్చి ఇప్పించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీహరి అన్న. స్వార్థంతో కూడిన పనులు చేయలేదనో, వ్యక్తిగత లాభాలు చూపలేదనో కక్ష పెంచుకొని ఎమ్మెల్యే కుటుంబంపై అబండాలు మోపాలని చూస్తున్నారు కొందరు తిరగనికి ఆడంగవి వెధవలు అంటూ మండిపడ్డారు. నిజాలు తెలియకుండా, సాక్షాలు లేకుండా పిచ్చి కూతలు కూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ రవికుమార్ హెచ్చరించారు.ఎమ్మెల్యే పేరు చెప్పుకుని ఎవడో తిని ఉండొచ్చు. అంతమా త్రాన ఆధారాలు లేకుండా అడ్డంగా కూస్తున్నారు. గతంలో భర్త వెంట భార్య రాలేదా, గెలుపోటములకు బాధ్యత వహించలేదా, సామాన్య కుటుంబంలో పుట్టి సర్పంచ్‌గా జడ్పిటిసిగా ఇప్పుడు ఎమ్మెల్యేగా భర్తకు తోడుగా ఓటమే ఎరుగని విజయాలను అందిస్తున్న ఆమెను వేలెత్తి చూపడానికి మనసేలా ఒప్పింది తెర వెనుక శిఖండులారా అంటూ ఆయన తీవ్ర ఆవేదనతో మండిపడ్డారు. ఆమె కూడా ఒకప్పటి ఎంపీటీసీ అన్న సంగతి మరిచిపోయారా.తన వారసత్వ రాజకీయం కొన సాగింపు కొరకు కొడుకుని దింపడంలో తప్పుందా. మరో పదేళ్లు కూడా వీళ్ళే ఉంటారేమోనని భయ పడుతున్నారా, జీర్ణించుకో లేకపోతున్నారా ఎందుకు ఇంత మీకు అక్కాసు అంటూ అన్నారు రవికుమార్. పనులు చేయడానికి కాంట్రాక్టర్లను అడుక్కోవలసి వస్తుంది. వాళ్లతో 30% కమిషన్ తీసుకుంటాడా. ఎవడైనా ఇస్తాడా. ఓండు ఇసుక గతంలో జరగలేదా పేపర్లలో చూడలేదా, మరి ఇప్పుడు మన ఇసుక వాహనం యాప్ ద్వారానే సప్లై అవుతుంది కదా. విషయ పరిజ్ఞానం లోకజ్ఞానం లేని మీరు పిచ్చి రాతలు రాస్తూ కారుకూతలు కూస్తూ ఆవాకులు చివాకులు పేలుస్తూ ఎమ్మెల్యే మీద బురద అంటివ్వాలని చూస్తుంటే గాజులు తోడుకొని ఇక్కడ కూర్చున్న వాళ్ళు ఎవరు లేరని ఆయన ఆవేదనతో మండిపడ్డారు. దమ్ము ధైర్యం ఉంటే ముందుకొచ్చి నిలదీయాలి. మనసులో కుట్ర పెట్టుకుని మంత్రి పదవి వస్తే ఇక మనల్ని మించిపోతాడని అక్కసుతో అడ్డం పడడానికి వేస్తున్న కుట్రలే ఇవి అని అన్నారు. మక్తల్ ప్రజలారా శ్రీహరి అన్న మీకు సోదర సమానుడే. అతని జీవితం మీకు తెలిసిన, తెరిచిన పుస్తకమే. రాజకీయ శక్తులు దొంగ చాటుగా కుట్రలు పన్నుతూ శ్రీహరి అన్నకి మంత్రి పదవి రానీయకుండా చేస్తున్న ప్రయత్నం ఇది. అన్న అతి మంచితనం వల్లే ఈరోజు వీళ్లు ఇలా రెచ్చిపోతున్నారు. ఇక తగ్గేదే లేదు. ఈ కుట్రలు చేస్తున్నవారు తెర వెనక ఉండి నడిపిస్తున్న వారు ఏదో ఒక రోజు బయటికి రాక మానరు శిక్ష పడక తప్పదు. ఈ ఐదేళ్లు సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేసి చూపిస్తాడు తమ నాయకుడు శ్రీహరి అన్న అంటూ అన్నారు. మక్తల్ చరిత్రలో మునుపెన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తాడు. తమ నాయకుడు శ్రీహరి అన్న స్థానికుడు, బడుగు బలహీన వర్గానికి చెందిన వాడు, మీరు కాకపోతే మరెవరు అండగా ఉంటారు. ఒక పేద సామాన్య కార్యకర్త ఈరోజు ఎమ్మెల్యేగా అయ్యాడంటే అది మక్తల్ నియోజకవర్గ ప్రజలు కడుపులో దాచుకొని భుజానమోసి చేసిందే కదా. రాబోయే కాలంలో అదృష్టం బాగుంటే మంత్రి పదవి కూడా వరిస్తుంది.

## అచ్చంపేట డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**అచ్చంపేట ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఐనులు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదర ప్రథమ స్థానం సాధించి ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్ విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో అయినా ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమం ప్రారంభంలో జిల్లా రాజ్య ప్రధాన ఉపాధ్యాయులు జె శ్రీనివాస్ రెడ్డి ఎస్ జిఎఫ్ కార్యదర్శి పాండు రాజ్యసభ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస మూర్తి అర్జునయ్య గోపాల్ ప్రారంభంలో క్రీడా పథకం ఆవిష్కరించి ఆటలను ప్రారంభించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ నాగరాజు రాములు బలరాం నాను తుకారాం రవి పిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**మక్తల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండు ఎక్స్ రోడ్ ప్రధాన రహదారి పై ఏయస్ ఐ శంకరయ్య ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదు, మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

# యాత్రకు వెళ్లే ఆర్టీసీ బస్సుల చార్జీలు తక్షణమే తగ్గించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**

**నారాయణపేటజిల్లాబ్యూరో(జనంసాక్షి):** శివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలానికికి వెళ్లే ఆర్టీసీ బస్సుల చార్జీలు వెంటనే తగ్గించాలని హిందూ భక్తులపై 50 శాతం చార్జీలు పెంచడం దారుణం అని నారాయణపేట జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు .హిందువుల పర్వదినాల సమయం లోనే ఇలా ఆర్టీసీ చార్జీలు పెంచడం ఎంత మేరకు సమంజసం అని ప్రశ్నించారు. పెంచిన ఆర్టీసీ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు మైనార్టీల ఆధ్యాత్మిక యాత్రలకు ప్రోత్సాహకాలాందిస్తూ మరోవైపు హిందువుల పర్వదినాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానాను నింపే అవకాశంగా మలచుకుంటోందనీ విమర్శించారు.లౌకికవాదంముసుగులో హిందూ పండగల సమయంలో హిందువులపై ఆర్థిక దోపిడీకి పాల్పడడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు.ఇలాంటి చర్యలను హిందువులు సంఘటితమై ఎదుర్కొనే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి అన్నారు.శ్రీశైలం కి వెళ్లే ఆర్టీసీ బస్సులకు 50 శాతం చార్జీలు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహ రించుకోవాలి లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రం లోని తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.



## హిమాచల్ స్పోర్ట్స్ మీట్‌కు వీపనగండ్ల వాసులు ఎంపిక



**వీపనగండ్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** సికింద్రాబాద్ జింఖానా క్రీడా స్థలంలో స్టేట్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో వీపనగండ్ల గ్రామానికి చెందిన పల్లె రఘునాథ్ రెడ్డి 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, జెట్టి సూర్యనారాయణ, విష్ణు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. షాట్ పుట్ క్రీడలో డి. కృష్ణయ్య ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరిగే స్పోర్ట్స్ మీట్ కు ఎంపికయ్యారు. విజేతలకు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నిరసన అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన యూనియన్ నాయకులు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కి జర్నలిస్టులకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఇక్కడ ఉన్న సమస్యలను వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పూర్తిగా తీరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జాతీయ కౌన్సిలింగ్ నెంబర్ రంగముని, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సింగల్ ఫేజ్ బోరు మోటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**శివ్వంపేట, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే సునీతాలక్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాంబండ గ్రామంలో యాదవసంఘం సభ్యుల కోరిక మేరకు మల్లన్నగుడి వద్ద తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన బోరుమోటర్ ను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు చేస్తున్న మహేశ్ గుప్తా ను ఆమె అభినందించారు. ప్రతీ ఒక్కరు సేవాగుణాన్ని కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, నాయకులు శ్రీశైలంయాదవ్, చెన్నానాయక్, మైసయ్య యాదవ్, యాదవసంఘం సభ్యులు ఉన్నారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన యూనియన్ నాయకులు



**మెదక్ జిల్లాబ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ జర్నలిస్టులకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ముఖ్యంగా మెదక్‌జిల్లాలో పనిచేస్తున్న అందరి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఆరోగ్య కార్డులను ఇవ్వాలని జర్నలిస్టులపై దాడులను నివారణకు కమిటీ వేయాలని, రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జే శ్రీనివాస్, జిల్లా నాయకులు రహమత్ అలీ, మహిపాల్ పాల్గొన్నారు.

## ఏటీఎంలో దొంగతనానికి ప్రయత్నం



**నర్సాపూర్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని గోల్డెన్ చికెన్ సెంటర్ సమీపంలోని యాక్సిస్ బ్యాంక్ ఏటిఎంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు చొరబడి ఏటీఎం మెషిన్‌ని ధ్వంసం చేసి డబ్బులు దొంగలించడానికి ప్రయత్నం చేశారు,కానీ డబ్బులు రాకపోవడంతో దొంగలు వెళ్లిపోయారని ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశామని యాక్సిస్ బ్యాంక్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ నీరుడి యాదగిరి తెలిపారు,మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని లింగం తెలిపారు.

# ప్రజాసేవకుడు ఉట్కూరి నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**కొల్చారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం గౌడ్**







**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ప్రజా సేవకుడు... పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించి... పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్న ఏకైక వ్యక్తి ఉట్కూరి నరేందర్ రెడ్డి అని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరి రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ 54 విద్యా సంస్థలను నడిపించి.. ఎందరో నిరుద్యో గులకు తన సంస్థలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించి దాదాపు వందలాది కుటుంబాలకు అండగా నిలిచిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. కొల్చారం మండలంలో సుమారుగా 480 ఓట్లు ఉండగా విద్యావంతులు ( గ్రాడ్యుయేట్లు ) రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలుకు తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి యేటా ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నరేందర్‌రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతాన్ని సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్‌జోన్‌లోకి చేర్పించ డం జరుగుతుందన్నారు. ఫీజు రియంబర్ మెంట్ కోసం కూడా ప్రత్యేక చొరవ చూపి కృషి చేస్తారని, మెదక్ జిల్లాలో ప్రత్యేకంగా నిరుద్యోగులకు ఉచితంగా కాంపిటేషన్ ఉద్యో గాలు కోసం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా కోచింగ్ సెంటర్లలో చదువుతున్న నిరుద్యోగులకు మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల్లోనే ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఒక్కొక్కటి అమలు చేస్తున్నది అని ఆయన తెలిపాడు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇళ్లిల్లు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీ ల గురించి వివరిస్తూ, మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్‌రెడ్డికి వేయాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మాజీసర్పంచ్‌ఆశన్నగారిశ్రీశైలం, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే చిన్నగన్నూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు సూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్‌రెడ్డి గెలుపుతో మెదక్ జిల్లాలో మరిన్ని విద్యాసంస్థలు రావడంతో విద్యా రంగంలో ముందుంటామని వివరించారు.

# అట్టహాసంగా కళ్యాణ వేడుక



**పాపన్నపేట,ఫిబ్రవరి 24(జనంసాక్షి):** మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా పాపన్నపేట ఈశ్వరాలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా సాగింది.అర్చకులు శ్రీనివాస్ శర్మ,శ్రీనాథ్ శర్మ, విశ్వనాథం శర్మ,ప్రత్యేక పూజలు చేశారు.మదిరే సుధాకర్ కుటుంబ సభ్యులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం గ్రామంలో పల్లకీ సేవ నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చేర్యాల ఎస్ఐ నీరేష్**



**చేర్యాల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ గంజాయి డ్రగ్స్ ఇతరమత్తు పదారాల జోలికి వెళ్ళవద్దని చేర్యాల ఎస్ఐ నీరేష్ సూచించారు. సోమవారం చేర్యాల మండలంలోని దొమ్మట గ్రామాన్ని సందర్శించిన అనంతరం గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## దీక్ష విరమణకు శ్రీశైలానికి శివస్వాములు

**అల్లాదుర్గం ఫిబ్రవరి 24( జనంసాక్షి):** మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని లక్ష్మీ నరసింహ దేవాలయం వద్ద నుండి సోమవారం శివ స్వాములు శివనామస్మరణతో ఇరుముడులతో శివదీక్ష విరమణకు అల్లాదుర్గం నుండి ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భ్రమరాంభ మల్లికార్జున స్వామి దర్శనానికి వాహనంలో బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో రాఘవేందర్ ,దుర్గయ్య, రమేష్ ,తదితర శివస్వాములున్నారు.



# గీతస్కూల్ చైర్పర్సన్ ఉషకు బెస్ట్‌ఉమెన్‌హెడ్‌పెన్యూర్ అవార్డు



**తూప్రాన్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** తూప్రాన్ గీతా విద్యా సంస్థల చైర్ పర్సన్ పి.ఉష బెస్ట్ వుమెన్ ఎడ్ ప్రెన్యూర్ అవార్డు అందు కున్నట్లు తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు హైదరాబాద్‌లోని ఎస్. ఐ. ఎం . ఎస్.ఎం.ఐ ఆడిటోరియం లో నిర్వహించిన సెమినార్ లో రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ నర్సింహారెడ్డి విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల యాజమా న్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లితండ్రులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం పరిశీలన

**జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24( జనంసాక్షి):** ఈనెల 27వ జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంతమంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 ద్వారా 74 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారని పోస్టల్ బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి బాలరాజు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 8 మహిళలు , 66 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి శాసనమండలి ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో ఎన్నికల విధులలో ఓటు హక్కు వినియోగించుకోలేని ఉద్యోగుల సౌకర్యార్థం ఈ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు . ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియో గించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసారు . పోలింగ్ సమయం ముగిసేవరకు 60 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకున్నారు . ఓటు వేసిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సురక్షితంగా భద్రపర్చాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# పీఆర్‌టీయూ అధికార పాబాట



కరీంనగర్/మెదక్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లా టీచర్ ఎమ్మెల్సీ గత కొన్నేళ్లుగా పీఆర్‌టీయూ సంఘం నేతలే ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా సదరు సీఎంను కలిసి ఉపాధ్యాయుల ఇబ్బందులను ఏకరువు పెడతారు. తదనంతరం యథాలాపమే. ఎక్కడ సమస్యలక్కడే.. గాప్‌చుప్ అన్నట్టుగా పరిస్థితి మారిపోతుంది. గతంలో మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తాజాగా రఘోత్తం రెడ్డి ఇలా అందరూ ప్రభుత్వాలకు మద్దతు తెలిపి అనుకూలంగా వ్యవహరించినవారే. అందుకే పీఆర్‌టీయూ అంటేనే ఎవరు గెలిచినా మళ్లీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించి అంటకాగుతారనే అపవాదు ఉంది. ఈ కారణంగా టీచర్లు, అధ్యాపకుల సంబంధించిన ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా పడకేశాయి. మెడికల్ బిల్స్, పీఆర్‌సీ, జీవో 317, సకాలంలో ప్రమోషన్లు, బదిలీలు లేకపోవడం, బెనిఫిట్స్, హెల్త్ కార్డు, గురుకులాల సమస్యలు.. చెప్తూ పోతే ఎన్నో పెండింగ్ పనులు ముందరపడ్డ పాపాన పోలేదు. గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో



ఉన్నప్పుడు నాటి సీఎం కేసీఆర్‌ను కలిసి ఎన్నో సందర్భాల్లో ప్రకటనలు గుప్పించారు. అయినప్పటికీ ఏ ఒక్క సమస్య పూర్తిస్థాయిలో కొలిక్కి రాలేదంటే సదరు ఎమ్మెల్సీలు, పీఆర్‌టీయూ పెద్దలు ఏ మేరకు ఒత్తిడి పెంచారో అర్థమైపోతోంది.

**ఆగమేఘాల మీద ప్రకటన**

రెండ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పీఆర్‌టీయూ నేతలు గురుకులాల సంబంధించిన విషయంలో ప్రకటన చేయడం పట్ల టీచర్ల నుంచి ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గత పదేళ్లుగా రాని ప్రకటన సరిగ్గా ఎన్నికల ముందే ఎలా వచ్చిందని గురుకుల టీచర్లు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలొచ్చినప్పుడే ముందుకొచ్చి తర్వాత ముఖం చాటేస్తున్నారని, నమ్మి ఓటేస్తే ప్రభుత్వాల దగ్గర తమ ఇబ్బందులను తాకట్టు పెట్టేస్తున్నారని ఉపాధ్యాయ, అధ్యాపకులు భావిస్తున్నారు. ఇక నుంచి అంత సులువుగా పీఆర్‌టీయూను నమ్మే పరిస్థితి లేదని, తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేసేవారినే ఎన్నుకునేందుకు ఐక్యంగా ముందుకెళ్తామని స్పష్టం చేస్తున్నారు.

**హామీలన్నీ బుట్టదాఖలు**

జూలై 2023 నుంచి అమల్లోకి రావాల్సిన కొత్త పీఆర్సీ ఇప్పటివరకు రాలేదు. 33 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించలేదు. పే రివిజన్ కమిషన్ చేసినా.. శిశు సంరక్షణ సెలవులు పెంపు, 20 ఏండ్ల సర్వీస్‌కే పూర్తి పెన్షన్, అలవెన్సుల పెంపు వంటి కీలక సిఫారసులను గత సర్కారు అమలు చేయలేదు. వీటన్నింటిపై కొట్లాడాల్సిన పీఆర్‌టీయూ ఎమ్మెల్సీలు, నేతలు ఏం చేశారని నలుగురు కలిసిన చోట ఇదే చర్చ కొనసాగుతోంది. కేజీబీవీ టీచర్లకు కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్, మోడల్ స్కూల్ టీచర్లకు సకాలంలో వేతనాలు, కారుణ్య నియామకాలు వంటి ఎన్నో పెండింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీది కాదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ కోసం గొంతు వినిపించేవారికే, మండలిలో ప్రశ్నించే వారికే ఓటేస్తామని టీచర్లు, అధ్యాపకులు ముక్తకంఠం వినిస్తున్నారు. ఈ క్రమంలో బీసీవాదం, బీజేపీ పార్టీ, పలు సంఘాల మద్దతు మల్క కొమరయ్యకు బలంగా మారాయి.

## ఎన్నికలకు ఆసక్తి చూపని పట్టభద్రులు

### నేటితో ప్రచారనికి తెర

**మునిపల్లి (జనంసాక్షి):** ఈ నెల 27 జరుగు ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకున్న మునిపల్లి మండల పట్టభద్రుల్లో అనాసక్తి కనబడుతుంది.మండలంలో 510 మంది పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. మునిపల్లిలో 78,గొప్లారంలో38,తాటి పల్లి34 బుదేరాలో 34,బస్సారెడ్డిపల్లి 29,పెద్దలోని 26, అల్లాపూర్ లో25, చిన్నచెల్మెడలో22, అంతారం21, ఖమ్మంపల్లిలో 21,లింగంపల్లి, పెద్ద చెల్మెడలో 20 చొప్పున, గార్లపల్లి 16,కంకోల్ 15,పిల్లోడి,మల్లికార్జున పల్లిలో 13 చొప్పున,మేళాసంగెంలో 12,బోడపల్లి, చీలపల్లిలో 9చొప్పున,పోల్కంపల్లి 8,బోడిశెట్టిపల్లి 8,మాక్తక్యాసారం 7,మగ్దుంపల్లి5,మన్ సాన్ పల్లి5, మల్లారెడ్డిపేట 5,గొర్రెగట్టు 4,బెలూరు 4,తక్కడపల్లి 4,ఇబ్రహీంపూర్ లో ఇద్దరు,హైద్లాపూర్ ఒక్కరు చొప్పున ఓటర్లు వున్నారు. వారిని అకర్శించడానికి రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారు.సాధారణ ఎన్నికలకంటే విభిన్నంగా ఈ ఎన్నిక ఉండటంతో వారికి ఎలా ఓట్లు అడగాలో అంతు పట్టడం లేదు.ఓటర్లతో గాకుండా ఆయా పార్టీల నాయకుల మెప్పు పొందడానికి ఓటరు లిస్టు పట్టుకుని తిరుగుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏర్పాటు చేసుకున్న సమావేశాల్లో ఒక్క పట్టభద్రుడు కూడ కనబడటం లేదు.ధాబాలు, హొటళ్ళలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు సందడి చేస్తున్నారు.పట్టభద్రుల ఓట్లు ఎలా రాబట్టాలని మల్లగుల్లాలు పడుతున్నారు .కాగా తమ ఫోన్ నెంబర్లకు వాయిస్ మెసేజ్ లతో అభ్యర్థులు ఓట్లు అడుగుతున్నారు తప్ప స్థానిక నాయకులు ఓట్లు అడిగిన పాపాన పోలేదని ఓటర్లు తెలిపారు.ఇక్కడ కాంగ్రెస్ మద్దతుదారుడైన నరేందర్ రెడ్డి,బీజేపీ మద్దతుదారుడు అంజిరెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రసన్నహరికృష్ణ ఆన్ లైన్ ప్రచారంలో ముందున్నారు.

## ఎమ్మెల్యే గారూ కుంటి సాకులు వెతకొద్దు

### సొంత పార్టీ కలహాలు సరి దిద్దుకోండి : బీఆర్‌ఎస్ జిల్లా నేత నందిమల్ల అశోక్



**వనపర్తి,24జనంసాక్షి (వనపర్తి):** అసెంబ్లీ నియృజకవర్గంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలం అయ్యారని బీఆర్‌ఎస్ మీడియాసెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ ఆరోపించారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు గెలిచినప్పటి నుంచి ఒక్క కొత్త అభివృద్ధి సాధించలేని ఎమ్మెల్యే ప్రజల దృష్టిని మరల్చడానికి సాకులు వెతుకుతున్నారని దుయ్యబట్టారు ఏడాది కాలంలోనే కాంగ్రెస్ లో అసమ్మతి కుంపట్లు రాజుకుంటున్నాయని దెప్పి పొడిచారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పర్యటనలో స్టేట్ ప్లానింగు బోర్డు వైస్ చైర్మెన్ జి.చిన్నారెడ్డి మీరు కలహించుకున్నది నిజం కాదా అంటూ ప్రశ్నించారు ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోవాలని హితవు పలికారు.మీ అంతర్గత కలహాలతో సతమతం అవుతూ ఇతరులపై అసహనం వ్యక్తం చేయడం తగదని హెచ్చరించారు. చీకటి ఒప్పందాలు,వెన్నుపోట్లు అలవాట్లు మీకున్నాయని అన్నారు.ఇంకోసారి మా నాయకులను విమర్శిస్తే మీ బి. టాక్స్ అవినీతి బయటపెడుతామని హెచ్చరించారు. 40 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడైన చిన్నారెడ్డికి వెన్నుపోటు పొడచి, డబ్బులు వెదజల్లి టికెట్ సంపాదించుకున్న విషయం ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఏం.ఎల్.ఏగా ఎన్నికైన మీరు గతములో మా నాయకులు చేసిన అభివృద్ధికి మించి అభివృద్ధి చేసి చూయించాలని డిమాండ్ చేశారు.గతములో మా నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంజూరు చేసి సాధించిన అభివృద్ధి పథకాలకు మళ్ళీ శంఖుస్థాపన చేయడం సిగ్గుచేటన్నారు. ఇటీవలి కాలంలో ఐటీ టవర్, ఫాం అయిల్ కర్మాగారం గతములో సెప్టెంబర్ 29, 2023 లో మాజీ మంత్రి కె.టి.ఆర్ తో శంకుస్థాపన చేసి పరిపాలన మంజూరు ఇప్పిస్తే వాటికి మళ్ళీ శంఖుస్థాపన చేయడం మీ అభివృద్ధా అని అశోక్ ప్రశ్నించారు. వెల్టూర్ దగ్గర ఆరోగ్య ఉపకేంద్రం,పెబ్బేరు,మోజర్ల శివారులో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వేర్ హౌసింగ్ గోదాములు నిరంజన్ రెడ్డి సాదించినవని,వాటికి మళ్ళీ శంకు స్థాపన చేసి మీరు సాధించినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు గతములో మంజూరు అయినాయి వాటిని కొనసాగిస్తున్నాం అని చెప్పివుంటే మీకు హుందాతనంగా ఉండేది. రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా,రైతు భరోసా ఇవ్వకుండా,బోనస్ ఇవ్వకుండా, కరెంట్, సాగునీరు, ఇవ్వకుండా, కనీస మద్దతు ధర ఇవ్వకుండా ఏమి సాదించాడానికి మార్కెట్ యార్డ్ లకు శంకుస్థాపన చేస్తున్నారో రైతులకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేసారు. ఇకనైనా డైవర్షన్ రాజకీయాలు మాని పేపర్ ప్రకటనలకు పరిమితం కాకుండా చిత్తశుద్ధితో అభివృధి చేసి చూపాలని అన్నారు.

## హోరాహోరీగా బగ్గీల ఫైనల్ పోటీలు

- మొదటి స్థానంలో ఎంఐటి అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ బీమా పాటిల్ కళాశాల
- రెండవ స్థానంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఔరంగాబాద్
- మూడవ స్థానంలో బివిఆర్ఐటి నర్సాపూర్



**నర్సాపూర్ ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ బాహా సే ఇండియా పోటీలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఎలక్ట్రికల్ కార్ రేసింగ్ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి ఈ పోటీలకు 51 బృందాలు సాంకేతికంగా తనిఖీ చేయగా వాటిలో 44 చెట్లు కఠినమైన సవాళ్లకు ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి వరకు అర్హత సాధించి పోటీలో తలపడ్డాయి నాలుగవ రోజు నాలుగు గంటల పాటు ఎండురెన్స్ నిర్వహించారు ఇందులో ద్రోణాచార్య అవార్డు అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ కు చెందిన బీమా గౌడు పాటిల్ కళాశాల కారు నెంబర్ ఈ 47 మొదటి స్థానం దక్కించుకుంది రెండవ స్థానంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఔరంగాబాద్ నిలువగా మూడవ స్థానంలో నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాల నిలిచింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ వి బాల కిష్టారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ఆటోమెటిక్ అండ్ సెమీ కండక్టర్ తయారీలో ఆవిష్కరణలకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

అదేవిధంగా విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారతదేశంలో రెండవసారి నిర్వహించే అవకాశం మా కళాశాలకు దక్కడం గర్వకారణంగా ఉందన్నారు విద్యార్థులకు తరగతి గది అవతల పాఠ్యాంశాలను నేర్చుకునేందుకు కృషి చేస్తామన్నారు బి.వి.ఆర్ ఐటి కళాశాల టెక్నాలజీలకు మారుపేరుగా ఇంజనీరింగ్ విద్య నందు ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఈ బహు సే ఇండియా బాలరాజ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ బాహ సే ఇండియా యొక్క 10 అద్భుతమైన సంవత్సరాలు ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైన వని బహు సే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్ల గరిష్ట భాగస్వామ్యం సాంకేతికత నైపుణ్యం స్థిరత్వం కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుంది అన్నారు ఈ పోటీలకు వచ్చిన విద్యార్థులకు అధ్యాపకులకు బి వి ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసింది ఈ కార్యక్రమంల బిపిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సుకుమాల్ జైన్ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు డైరెక్టర్ రామమంథన్ టాటా మోటార్స్ జనరల్ మేనేజర్ ఉమేష్ అభయాన్కర్ ఈ భాజా సైన్ ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్ బాలసుబ్రమణ్యం డాక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపాల్ సంజయ్ దూబే డీజీఎం కాంతారావు మేనేజర్ బాపురాజ్ మేనేజర్ బాపిరాజు ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలో సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు. 16 డిసెంబర్, 2023 నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా బాధ్యతలు నిర్వర్తించిన సంచిత్ గంగ్వార్ ఈ నెల 21న అదనపు కలక్టర్ గా నారాయణపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి ఐ .డి. ఒ.సి సమావేశ మందిరంలో సంచిత్ గంగ్వార్ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో గాని స్థానిక సంస్థల నిర్వహణలో గాని చాలా బాగా పనిచేశారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ తరఫున, రెవెన్యూ, జిల్లా అధికారులు, మండల అధికారుల తరఫున సంచిత్ కు శాలువాలు, పూల మొక్కలతో ఘనంగా సన్మానం చేసారు. బదిలీ పై వెళుతున్న సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పోస్టింగ్ తీసుకున్నాక మొదటగా వనపర్తి జిల్లాలో విధులు నిర్వహించడం జరిగిందని, చాలా విషయాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. అధికారులు



అందరూ బాగా పనిచేసి సహకరించడం వల్ల సమర్థవంతంగా పనిచేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి, 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనుండగా మార్చి, 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రధానమంత్రి 2015 జనవరి, 22న బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనవరి, 22 నుంచి మార్చి 8 వరకు మహిళా సాధికారత, అమ్మాయిల సంరక్షణ సాధికారత పై సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.

అమ్మాయిల చదువులు, పెళ్లి కొరకు కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకం తెచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అమ్మాయి పేరున తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన చేసి ప్రతి నెల కొంత మొత్తం జమ చేస్తే అమ్మాయి యుక్త వయస్సు వచ్చేనాటికి ప్రతి సంవత్సరం 8.6 శాతం వడ్డీతో కలిపి ఇస్తారని ఇది చాలా పెద్ద మొత్తం వస్తుందని తెలియజేశారు. అనంతరం బేటి బచావో బేటి పడావో ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ కే. ఉమామహేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో హైమాస్ట్ లైట్ల వెలుగులు



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** గ్రామాలలో ఏర్పాటుచేసే హైమాస్ట్ లైట్లతో పల్లెల్లో వెలుగులు నిండడంతో పాటు కొత్తదనం సంతరించుకుంటున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, చీకరు చెట్టు తండా, వీరాయపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన, హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసే ఈ హైమాస్ట్ లైట్లతో గ్రామాలలోని కూడళ్ళ వెలుగులతో నిండిపోతున్నాయని, గ్రామీణులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్ల నిర్వహణను సక్రమంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్దయ్య, తిక్కన్న, రాధాకృష్ణ తిరుపతి రెడ్డి, నాయకులు చందు, శ్రీశైలం, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. రుక్కన్నపల్లి తాండాకు చెందిన యువకుడు సచిన్ ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పెయింట్స్ ,హార్డ్వేర్ దుకాణాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు స్వయం ఉపాధి పై ప్రత్యేక దృష్టి సారిస్తూనే, ప్రభుత్వ ఉద్యోగ సాధనలోనూ పట్టు సాధించాలని ఆకాంక్షించారు. పెయింట్స్ హార్డ్వేర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న సచిన్ ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం మాజీ జెడ్పిటిసిసోలిపురం రవీందర్ రెడ్డి, ముందటి తండా మాజీ సర్పంచ్ జయంతి, భాషా నాయక్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఓ శ్రీనివాసరావు అన్నారు. మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో సోమవారం పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ పాల్గొన్నారు.

# అంతా.. శివమయం..!

**జిల్లావ్యాప్తంగా శివరాత్రి..శోభ**

**ఉత్సవాలకు సిద్ధమైన శంభులింగేశ్వర స్వామి ఆలయం**

**ఈ నెల 26న భ్రమరాంబా శంభులింగేశ్వరుల కళ్యాణోత్సవము**









**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24( జనం సాక్షి)**

ఓం నమఃశివాయ మంత్రం భక్తజనం మదిలో ప్రతిధ్వనిస్తోంది. గరళకంఠుడి కరుణాకటాక్షం కోసం పరితపించని ప్రాణి ఉండదంటే అతిశయోక్తికాదు. హిందువుల పర్వదినాల్లో మహాశివరాత్రికి ప్రత్యేక స్థానం ఉంది. ఆ రోజున ఉపవాసం ఆచరించి భక్తిశ్రద్ధలతో శివపూజ నిర్వహిస్తే పుణ్యఫలం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. శివపార్వతుల కల్యాణ మహోత్సవం లోకానికి సంబరం. అదే మహాశివరాత్రి పర్వదినం. పవిత్ర మహాశివరాత్రి రోజు సమీపించే కొద్దీ శివాలయాలు కొత్త శోభను సంతరించుకుంటున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో వెలసిన శ్రీ భ్రమరాంబా సమేత శంభులింగేశ్వర ఆలయం శివరాత్రి ఉత్సవాలకు సిద్ధం అయింది. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మహాగణపతి పూజ, పంచగవ్య సంస్కారం, భూ శుద్ధి, మాతృక, నాంది, దీక్షాధారణము, ఆచార్యాది ఋత్విగ్వరణం, నవగ్రహమంటపారాధనము, ప్రధాన కలశస్థాపనా పూర్వక సర్వతోభద్ర మండల దేవతావాహనము, ముఖ్యదేవతావాహనము, అర్చన, గర్భాలయమున శంభులింగేశ్వరస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకము, బిల్వార్చన, పుష్పార్చన, రుద్రహవనము, పురుషసూక్త, శ్రీసూక్త హవనములు, స్థాప్యదేవతాహవనము, మూలమంత్ర, హవనములు, బలిప్రదానం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**రోజువారి కార్యక్రమాలు**

25న పూర్ణకుంభంతో ఆలయ ప్రవేశం, శ్రీ మహాగణపతి పూజ, గోపూజ, అఖండ దీపస్థాపనము ధ్వజారోహణము, శ్రీ శంభులింగేశ్వరస్వామికి అభిషేకము, శ్రీ భ్రమరాంబా అమ్మవారికి, అభిషేకము, అలంకరణ "కుంకుమార్చన" హారతి, తీర్థప్రసాద వితరణ 26 న శ్రీ మహాగణపతి పూజ, పంచగవ్య సంస్కారం, భూ శుద్ధి, మాతృక, నాంది, దీక్షాధారణము, ఆచార్యాది ఋత్విగ్వరణం, నవగ్రహమంటపారాధనము, ప్రధాన కలశస్థాపనా పూర్వక సర్వతోభద్ర మండల దేవతావాహనము, ముఖ్యదేవతా వాహనము, అర్చన, గర్భాలయమున శంభులింగేశ్వరస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకము, బిల్వార్చన, పుష్పార్చన, రుద్రహవనము, పురుషసూక్త, శ్రీసూక్త హవనములు, స్థాప్యదేవతాహవనము, మూలమంత్ర, హవనములు, బలిప్రదానం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, లింగోద్భవకాలమున స్వామివారికి ఏకవార రుద్రాభిషేకం, శ్రీ దత్త ఫౌండేషన్ రఘు గురూజీ చే సత్సంగ కార్యక్రమం రాజ్ కుమార్, శిల్పా బృందం వారిచే భక్తిగీతాల కార్యక్రమం. తీర్థప్రసాదవితరణ. 27 న శ్రీ భ్రమరాంబా శంభులింగేశ్వరుల కళ్యాణోత్సవం,స్వామి వారి పల్లకీ సేవ అనంతరం తీర్థప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి : అదెల్లి రవీందర్ శ్రీ శంభు లింగేశ్వర స్వామి సేవా సమితి చైర్మన్, ధర్మకర్త**



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో వెలసిన శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆలయ వ్యవస్థాపకులు కీ.శే ఆదెల్లి నారాయణ ఆశీస్సులతో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 25 నుంచి 27 వరకు ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. ఆలయానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసాం. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంభు లింగేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అంగన్‌వాడీలో సీమంతం కార్యక్రమం





**అయినవిల్లి (జనంసాక్షి, రవితేజ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లతో సీమంతం కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో శిక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లకు సీమంతానికి గల కార్యక్రమాలు చేశారు.